# దక్షిణం వైపు వాటా

శృంగార కథా మాలిక



రమకు మొగుడి పద్ధతి అర్థం కాకుండా పోతోంది. ఇన్నాళ్లూ 'అనుమానపు మొగుడు'లే అని భరించడం నేర్చుకొంది. ఇప్పుడు అతని అత్యాశ తనకు మింగుడు పడటం లేదు. అదయినా ఎటువంటి ఆశ!

సీతాపతి చిన్నప్పటి నుంచీ అదోరకం మనిషి. అతని తల్లి సాయంత్రం వేళ గుమ్మంలో కూచుని పక్కింటావిడతో కబుర్లు చెప్తూండటం అతనికి నచ్చేది కాదు. ఆవిడ సాయంత్రం నాలుగవగానే స్నానం చేసి, బొట్టూ కాటుకా పెట్టుకొని పౌడరు రాసుకొని మల్లెపూలు పెట్టుకొని గుమ్మంలో కూచునేది. మొగుడి గురించి ఎదురు చూస్తూ తనలాటి ఇరుగమ్మ, పొరుగమ్మలతో బాతాఖానీ కొడుతూ ఉండేది.

సీతాపతికి పధ్నాలుగు, పదిహేనేళ్లు వచ్చిన దగ్గర్నుంచీ రోడ్డుమీద వెళ్లే మొగాళ్లు ఒక్కసారి ఆగి తల్లి అందాన్ని తేరిపార చూసి వెళ్లడం గమనించేవాడు. ఆవిడ ఎవరి గురించీ ప్రత్యేకంగా పట్టించుకోకపోయినా తన అందం, అలంకరణ నలుగురి కంట్లో పడడం ఆవిడకీ తృప్తి నిచ్చేది. ఎందుకంటే ఆవిడ భర్త ఆరున్నరకు ఉస్సురంటూ వచ్చి, కాఫీ తాగి ఉషారు తెచ్చుకొని వీధి చివర 'కల్వర్టు' దగ్గర ఫ్రెండ్స్‌తో చేరి సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డిలను చీల్చి చెండాడేసి తొమ్మిది గంటలకు ఇంటికి చేరేవాడు!

'అమ్మా ఇంట్లో లోపలికెళ్లి కూచోకూడదూ?' అని సీతాపతి విసుక్కొంటే,

"ఈ మూడు గదుల అగ్గిపెట్టె ఇళ్లల్లో రోజంతా మగ్గిపోయి సాయంత్రం గాలి తిరిగినప్పుడు గుమ్మంలో కూర్చోకపోతే ఎలాగరా? మనకేమైనా లాన్లున్నాయా? పోర్టికోలున్నాయా? సిటవుట్లు ఉన్నాయా? నేనే కాదు, ఈ పేటలో అందరు ఆడంగులూ ఇలాగే కూచుంటారు పోయి చూడు. అయినా మీ నాన్నగారికిలేని అభ్యంతరం నీకేమిట్రా వెర్రి సన్నాసీ. వెళ్లి నీ చదువు చూసుకో" అంటూ ఆపేక్షగానే చివాట్లేసింది.

అప్పుడేమీ అనలేకపోయినా ఇంటరు తప్పాక చెల్లెలు కూడా తల్లి పక్కన చేరితే ఇక ఓర్చుకోలేక చెల్లెల్ని తిడితే ఆమె ఫెడీమని జవాబిచ్చింది. "నువ్వు మాత్రం సాయంత్రం రోడ్లట్టుకు తిరగడమేం? నువ్వూ మధ్య గదిలో తలుపులు బిడాయించుక్కూచో, నేనూ పక్కనే కూచుంటా. నీ పెళ్లాం మీద చూపించు నీ అథార్టీ. నా మీద చూపిస్తే ఊర్కోను" అంటూ పోట్లాడింది.

అప్పుడే నిర్ణయించుకొన్నాడు సీతాపతి– కష్టపడి పైకొచ్చి పెళ్లాం ఇతరుల కంట బడనక్కర్లేనంత కాంపౌండున్న ఇంట్లో కాపురం ఉండాలని. కష్టమైతే పడ్డాడు కానీ పైకి రాలేదు. ముప్పై రెండేళ్ల వయసు వచ్చే దాకా చూసి ఇంతకంటె పైకి రానని తేల్చుకున్నాక రమను కట్టుకొన్నాడు.

అందమైన భార్యనైతే పొందాడు కానీ ఆమెకు అందమైన ఇల్లు సమకూర్చలేకపోయేడు. ఈ ఇంటి దక్షిణపు వాటా మాత్రమే అతనికి రాసిపెట్టి వుంది. ఇంటికి వస్తూనే కర్టెన్లు బిగించాడు. కావాలంటే పెరట్లో కూచోమన్నాడు, కానీ అది ఎనిమిది వాటాల పంచవటి. నూతి దగ్గరికి వచ్చే జనం, పోయే జనం, పని చేసుకొనే జనం – మగా, ఆడా. అందుకని గదిలోనే కూచుని కాలం గడపమన్నాడు భార్యను.

'తన తల్లీ, చెల్లీ ఆరు బయట కూచున్నా కట్టు దప్పలేదు. తన భార్య కూచోకపోయినా తప్పవచ్చు. అందువల్ల తన జాగ్రత్తలో తను ఉండడం మంచిది' అనుకొని తన వైపు, భార్య వైపు మగ చుట్టాలు ఒక్కర్నీ రానిచ్చేవాడు కాదు. అన్నదమ్ముల వరసవాళ్లు కూడా తన ఎదురుగా ఉండి మాట్లాడాల్సిందే. బావ, మావ వరసవాళ్లతో గిల్లి కజ్జాలు పెట్టుకొని వాళ్లు తన ఇంటికి రాకుండా చూసుకొన్నాడు. పొరుగువాళ్లలో కూడా తూర్పు వైపు వాటాలో ముసలమ్మ గార్ని మాత్రం కలవనిచ్చేవాడు.

**బాసూ ప్రసాద్**

రమ కూడా క్రమంగా ఈ అనుమానం మనిషితో బతకడం నేర్చుకొంది. ఈ ఒక్కటీ తప్ప మిగిలినవన్నీ మంచి గుణాలే. తనను బజారుకి తరిమి పని చేయించడు. ఉబుసుపోవటం లేదంటే రేడియో కొనిపెట్టాడు. వినివిని వినుగువుట్టిందంటే పోర్టబుల్ టీవీ కొనిపెట్టాడు. స్టార్ టీవీ కనెక్షన్ మాత్రం ఒద్దన్నాడు. ఏదో దేవుడు చల్లగా చూసి ఓ పిల్లా, పాపా కడుపున పడితే వాళ్లతో కాలక్షేపం అయిపోతుంది. తనకీ పెద్ద కోర్కెలు లేవు.

పరిస్థితి ఇలా ఉండగానే సీతాపతి ప్రమోషన్ గొడవొచ్చి పడింది. సీతాపతి సర్వీసులో చేరి పది సంవత్సరాలయినా హెడ్ క్లర్కు ప్రమోషన్‌పై ఆశ పెట్టుకోలేదు. ఉన్న ఇద్దరు హెడ్ క్లర్క్‌లకీ ఒకడికి పది సంవత్సరాలు, మరొకడికి ఎనిమిది సంవత్సరాలు సర్వీసుంది ఇంకా. ఇంతలో హఠాత్తుగా పది సంవత్సరాలాయన పోవడంతో ఖాళీ ఏర్పడింది. దానికి పోటీ పడ్డవాళ్లలో అతనితో సమానమైన అర్హతలు, సీనియారిటీ వాళ్ళు ముగ్గురున్నారు. అసలు పోటీ ఈ ముగ్గురి మధ్యనే. మేనేజరు కొత్తగా వచ్చాడు. అతని రిపోర్ట్ మీదే మొత్తమంతా ఆధారపడి ఉంది. అదే సీతాపతి బాధ!

'పాత మేనేజరయితే మనకి గ్యారంటీగా ప్రమోషన్ వచ్చేసేది. ఓ సారి ఆయన టిఏ బిల్స్ గొడవల్లో పాత బిల్లులు దాచేసి ఆయనకు


5వకథ
CHANDRA

ఉపకారం చేసి పెట్టేడు తను. కొత్తవాడు ఎలాటి వాడో ఏమీ తెలియదు. మనిషన్నాక ఏదో ఒక బలహీనత ఉండక పోతుందా? అదేదో కనుక్కొని అప్ప తెచ్చైనా అది సమకూరిస్తే చాలు. ప్రమోషన్, మంచి జీతం, కాంపౌండువాల్ ఉన్న ఇంటికి మారిపోవచ్చు. తక్కినవాళ్లకు ఈయన గురించి ఏం తెలిసో?'

వాళ్లు తెలియదన్నారు. ఆలోచించగా. ఈయన పని చేసిన పాత బ్రాంచిలో ఫ్రెండు గుర్తొచ్చాడు. వివరాలకై ఉత్తరం రాసాడు. ఉత్తరం అందగానే స్నేహితుడు ఫోన్ చేసాడు—

'ఇటువంటివి ఉత్తరంలో రాయడానికి కుదరదని ఫోన్ చేస్తున్నాను గురూ! ఇతను డబ్బూ, గిబ్బూ ఏమీ తీసుకోడు. మామూలుగా స్ట్రిక్టు. అయితే వొకటే వీక్నెస్సు.చాలా తక్కువ మందికి తెలుసు. పెళ్లాన్ని వాడి పక్కలో పడుక్కోబెట్టిన వాడికి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు ట్రైయినింగులు అన్నీ ఇస్తాడు. పాపం ఏం చేస్తాడు? పెళ్లాం పరమ గయ్యాళి. దగ్గరకి రానివ్వదు. దాంతో ఈ పద్ధతి మొదలెట్టాడు. కానీ ఓ సుగుణం వుంది. పని చేసిపెడతాడు. పైకి ఎక్కడా గొప్పలు చెప్పకుండా గుంభనంగా ఉంటాడు. అందుకనే చాలామందికి తెలీదు. ప్రమోషన్ కావాలంటే పెళ్లానప్పగించాల్సిందే. నువ్వా పని చెయ్యవ్. నాకు తెలుసు. అందుకని ఆశ విడిచి పెట్టేయ్. ఇది నా సిన్సియర్ సలహా.'

సీతాపతి దిమ్మెరపోయాడు 'ఎంత దారుణం' అనుకొన్నాడు.

సాయంత్రానికి 'మనుషులు అనేక రకాలు' అని సమాధానపడ్డాడు. మరుసటి రోజు సాయంత్రానికి 'అందరితో బాటు నడవనివాడు ఎందుకూ కొరగాడు' అనుకొన్నాడు. మూడు రోజులకి 'ఒకటి సంపాదించాలంటే మరొకటి పోగొట్టుకోవాల్సిందే. ఇదే జీవితం' అని ఓదార్చుకొన్నాడు. వారం రోజుల తర్వాత హఠాత్తుగా తట్టింది – 'ఎనిమిది సంవత్సరాల తర్వాత కూడా తనకు ప్రమోషన్ వస్తుందని నమ్మకం ఏమిటి? అప్పట్లోచ్చే మేనేజరు ఎటువంటి వాడో? తనకు ఎవరో ఒకరు పోటీకి రాక మానరు. ఇటువంటి సమస్య మళ్లీ వచ్చి తాను రాజీపడినా పని అవుతుందని గారంటీ ఏముంది? ఆ పడేదేదో ఇప్పుడే పడితే మంచిది. ఇతను గారంటీ మనిషని ఫ్రెండు చెప్తున్నాడు. అయినా తనలాటి వాడు ఇటువంటి స్థితికి దిగజారడమా? ఛా, ఛా' అనుకొన్నాడు.

పది రోజులు పోయేసరికి 'నేను ఎటువంటి వాణ్నో అందరికీ తెలుసు. నాకు ప్రమోషన్ వచ్చినా ఇలా వచ్చిందని ఎవరూ అనుకోరు. ఈ విషయం నాకూ, మేనేజరుకూ, రమకూ తప్ప మరెవరికీ తెలియదు' అని గుర్తు చేసుకున్నాడు. కానీ రమతో ఈ విషయం చర్చించే తెగింపు చేయలేదు.

పదిహేను రోజుల తర్వాత, మేనేజరు "సీతాపతి గారూ, ప్రమోషన్ విషయం ఏమయిందని హెడాఫీసు వాళ్లు వాకబు చేస్తున్నారు. మాటబుల్ కాండిడేట్ ఎవరూ నాక్కనబడటం లేదు. అక్కణ్నుంచే ఎవర్నైనా పంపమని నోట్ పుటప్ చేయండి" అన్నప్పుడు అప్రయత్నంగానే "సార్, మీరు మనుష్యులను తరచి చూడకుండానే ఓ నిర్ణయానికి రాకూడదు. ఓసారి మా ఇంటికి వచ్చి మా సంగతీ, సందర్భం తెలుసుకొంటే మీకే అర్థమవుతుంది. ఈ నోట్ తర్వాత రాస్తాను సార్" అన్నాడు.


ఆయన ఏమనుకొన్నాడో ఏమో రెండు నిమిషాలు పరీక్షగా సీతాపతి మొహం కేసి చూసి, "సరే అలాగే కానిద్దాం" అన్నాడు.

మేనేజరు దగ్గర ఏదో చెప్పేసినా భార్య దగ్గిర ఈ విషయం ఎలా చెప్పాలో సీతాపతి చాలాసార్లు రిహార్సల్ వేసుకొన్నాడు. ఆ రాత్రి భోజనాల టైములో డబ్బు ఇబ్బందుల గురించీ, అందరూ అడ్డదారులు తొక్కడం గురించీ, అందరూ నడిచే దారిన వెళ్లకపోతే పడే కష్టాల గురించీ, ఒక్కసారి కళ్లు మూసుకొని భరిస్తే కలిగే లాభాల గురించీ, జీవితాంతం ఉండబోయే పెద్ద ఇల్లు గురించీ చెప్పుకొచ్చాడు. చివరగా విషయం బయటపెట్టాడు.

ఊహించినట్టుగానే రమ ఏడ్చింది, తిట్టింది, కేకలేసింది, నెత్తి మొత్తుకుంది, అన్నం మానేసి అలిగింది. బెక్కుతూ మంచమెక్కి ఎప్పటికో నిద్రపోయింది.

తెల్లారి లేచాక ఉబ్బిపోయిన కళ్లతో మొగుడి కేసి చూసి 'మీ ఇష్ట ప్రకారమే కానీయం'డంది.

తనెందుకు సరేనందో రమకే సరిగ్గా అర్థం కాలేదు. 'భోగభాగ్యాల మీద ఆశ లేదని తనకు తాను నచ్చచెప్పుకుంటున్నా, తనూ దరిద్రంతో వేగలేకపోతోందా? మొగుడు తనను పంజరంలో పెడతాడు. సరే. అది బంగారు పంజరమయినా బాగుణ్ను. ఇప్పుడున్నది ఇనుప పంజరం. పిల్లలు పుడితే ముక్తి కలుగుతుందని ఎదురు చూసోంది తను. పెళ్లయి ఇన్నాళ్లైనా పిల్లలు కలగలేదేం? ఆయన లోపమా? లేక పద్ధతి తెలీదా? పూర్వానుభవం ఉంటే తనకు తెలిసేది ఏది సరైన విధానమో, కాదో. ఈ మేనేజరు దగ్గర తెలుస్తుందేమో! పిల్లల కోసం పరీక్షలు చేయించుకోమంటే



ఈయన వద్దంటారు. నపుంసకుడా? పోనీ ఈ మేనేజరు వల్లనైనా పిల్లలు పుడితే బాగుండును.

తనలో లోపం వలననే ఆయన ఇంత కట్టడి చేస్తున్నారేమో! ఈ కట్టుబాట్లవల్లే పరాయి మొగుడితో పొందు తను వాంఛిస్తోందా? తను చేసేది తప్పా? పుస్తకాలలో ఎక్కడో చదివింది. పాత కాలంలో ఇంటికొచ్చిన అతిథికి అన్నంపెట్టి, పక్క వేసి, పెళ్లాన్ని కూడా అప్పగించేవారట. అది అతిథి మర్యాదట. ఏమో బాబు తప్పో, ఒప్పో మొగుడు చెప్పిన ప్రకారం చేస్తున్నాను. పాపం, పుణ్యం ఈయనదే!

భార్య ఒప్పుకోవడంతో సీతాపతి మనస్సు చివుక్కుమంది. ఆవిడ శీలం శంకించబోయేడు కూడా. కానీ పెళ్లానికి సవ్యమైన మార్గాల్లో కూడు పెట్టలేని వాడు పెళ్లెందుకు చేసుకోవాలని ఆవిడ తిట్టిన విషయం గుర్తుకొచ్చింది. "చెప్పిన మాట వినే రకం కాబట్టి తన ఆజ్ఞ పాలిస్తోంది. ఆమెదేం తప్పులేదు" అనుకొన్నాడు. ఇంకా ఆలోచించగా ఇంకో మార్గం తోచింది కర్ర విరక్కుండా, పాము చావకుండా కార్యం సాధించడంలోనే ఉంది గొప్ప. మేనేజర్ని ఊరించి, ఊరించి దగ్గరకు దాకా తీసుకువచ్చి ఏ క్షణాన్నైనా అందుతుందని అనిపించి, కబుర్లతో కాలక్షేపం చేయించి ప్రమోషన్ తెప్పించేసుకొంటే ఆ తర్వాత రమకు ఇన్ఫెక్షన్ వచ్చిందని కొంతకాలం దాటిచేస్తే ... ప్రమోషన్ కన్ఫర్మ్ అయిపోయాక 'పోరా' అంటే సరి! ఇవేమో వివరంగా చెప్పకుండా తెలుగు సినిమాలు చూపించి 'వేషాలు' నేర్చుకోమన్నాడు. రమ కంతా అయోమయంగా ఉంది. మేనేజరు మొదటిసారి వచ్చినప్పుడు మరీనూ.

ఆయన్ని రమకి పరిచయం చేసి 'ఇంట్లో కాఫీ పొడి అయిపోయింది వెళ్లి తెస్తాను సార్' అంటూ సీతాపతి బయటకెళ్లాడు. రమ మేనేజరు ఎదురుగా తలవంచుకొని కూచుంది. మేనేజరుకూ ఉతుకుష్టంగా ఉంది. అతనికి ఇన్నాళ్లూ తగిలిన మనుష్యులు చొరవ గలవాళ్లు, భర్త అలా వెళ్లగానే చెయ్యిపట్టుకొని మంచం మీదకి తీసుకుపోయే వాళ్లు, మాట్లాడకుండా ఒళ్లు అప్పగించేసేవారు. తను ఇష్టమొచ్చినంతసేపు ఆడుకొని వచ్చేసేవాడు. మొగుడు మళ్లీ మర్నాడు ఆఫీసులోనే దర్శనం ఇచ్చేవాడు.

ఈమె చూస్తే ముభావంగా ఉన్నట్టుంది. ఇష్టముందో, లేదో? తనకా చొరవ తీసుకొని తెలుసుకొనే అవసరమూ, అలవాటూ, నేర్పూ లేవు. ఏం మాట్లాడాలో తెలీకుండా ఉంది.

చివరికి రమే మొదలు పెట్టింది "మా వారు ఉన్నంతసేపూ అంతలా మాట్లాడి, ఆయన వెళ్లగానే మూగనోము పట్టేరేం?"

"నాకు ఆడవాళ్లతో మాట్లాడడం అంత అలవాటు లేదండి."

రమ తన కాలేజీ రోజులు, ఇటీవల చదివిన పుస్తకాలు గుర్తుకు తెచ్చుకొని "మగాళ్లతో మాట, ఆడాళ్లతో ఆట – అదన్నమాట మీ పాలసీ"

అంది ఉడికిస్తూ.

మేనేజరు కూడా కొద్దిగా ధైర్యం తెచ్చుకున్నాడు. "ఆటలో ఒకరు గెలవడం, మరొకరు ఓడడం ఉంటుంది. ఒకరికి ఆనందం మరొకరికి దుఃఖం ఉంటుంది. ఇద్దరూ ఆనందం పొందేది ఒకే ఆట ఉంది. ఏమంటారు?"

"మరి ఆటలో ఇద్దరికీ సమానంగా ఛాన్సుండాలి. కొన్ని వస్తువులు ఇద్దరి దగ్గరా ఉన్నాయి సరే. కానీ ఒకటి ఒకరి దగ్గరే ఉంటే ఎలా?"

"అది అవతలి వాళ్ల చేజిక్కాక ఉన్నా ఏం లాభం చెప్పండి."

"అయితే చేజిక్కించుకొంటే చాలంటారు."

మేనేజరు నవ్వేడు, మొదటిసారిగా. "చేపట్టిన వస్తువుని ఎక్కడ ఎలా ఉపయోగించుకోవాలో తెలీనంత అజ్ఞానులమకోను."

"పది మందితో తిరిగిన వాళ్లకు వస్తుంది జ్ఞానం. వాళ్లే మాలాటి వాళ్లకు పంచాలి."

"ష్యూర్, ష్యూర్" అని మేనేజరు అంటూండ గానే సీతాపతి తిరిగి వచ్చేసాడు. 'రమా, కాఫీపొడి ఇదిగో' నంటూ. మేనేజరు, రమ తెల్లబోయారు. 'ఈ మాత్రం తెలియని వాడేమిటా, వీడు' అనుకొని మేనేజరు ముఖం మీద చికాకు ప్రదర్శించాడు కూడా.

"సారీ సార్! అయిపోయిందనుకొన్నాను" అన్నాడు సీతాపతి వినయం నటిస్తూ.

"ఎక్కడయ్యా?!"

"పోనెండి సార్. బుధవారం మళ్లీ వద్దురుగాని" అంటూ పంపించేసాడు.

బుధవారం మళ్ళీ ఇదే తంతు.

సీతాపతి బయటకెళ్లగానే మేనేజరు అడిగేడు – "ఆఫీసు పనిలోనే అనుకొన్నాను. మీ వారు అన్నిట్లోనూ స్లోనే లాగుంది. ఇలా బజారు కెళ్లి అలా వచ్చేస్తున్నారు" అన్నాడు.

"పెళ్లి మాత్రం లేటుగా చేసుకొన్నారు" అంది కొంటెగా.

"పెళ్లి సరే. ఆ తర్వాతది? ఫాస్టేనా స్లోనా?"

"నార్మల్ ఏదో నాకెలా తెలుస్తుంది?"

"నాతో వుంటే తెలుస్తుంది" ఉత్సాహంగా అన్నాడు మేనేజరు.

"మీరు నార్మలా?" అంది రమ వత్తి పలుకుతూ.

మేనేజరు ముఖం ముడుచుకున్నాడు. అందులో వివరీతార్థం తోచింది. రమ కూడా గుర్తిం చింది. అతను అవమానకరంగా ఫీలవుతున్నాడని. ఎలా సరిదిద్దాలో తెలియలేదు. కొద్దిసేపు ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు.

కొంచెంసేపాగి పరిస్థితి చక్కదిద్దడానికి "ఇల్లు చూసి ఇల్లాల్ని చూడమన్నారు. ఇల్లాల్ని చూసారు. ఇల్లు చూస్తారా?" అంది.

మేనేజరు 'హమ్మయ్య' అనుకొని 'రండి చూద్దాం' అన్నాడు.

ఇల్లూ చూపుతూ 'ఇంటికీ ఇల్లాలికీ పోలిక ఉంటుందేమో అందుకనే ఆ సామెత. ఇల్లెలా ఉంది?" అంది రమ.



"ఇరుగ్గా ఉంది" అన్నాడు మేనేజరు రొమాంటి క్‌గా.

రమ అర్థం గ్రహించింది. జవాబేమి చెప్తుంది? ఊరుకుంది.

మేనేజరు బెదిరాడు– 'ఆమెకు కోపం వచ్చిం దేమో. ఇన్సల్ట్‌గా ఫీలయిందేమో.' ఏమీ మాట్లాడ కుండా కుర్చీలో కూలబడ్డాడు.

వ్యవహారం ముందుకు సాగి ఏదో ఒకటి జరిగితే బాగుణ్నని రమ అనుకుంటూండగానే సీతాపతి వచ్చిపడ్డాడు. మేనేజరు కోపంగా చరచరా బయ టకు వెళ్లిపోయాడు.

మర్నాడు ఆఫీసులో గట్టిగా చెప్పాడు– శనివారం మళ్లీవస్తానని. రెండు గంటల దాకా సీతాపతి తిరిగివస్తే ఊరుకోడట. పంపాల్సిన రిపోర్టు దీని గురించే తొక్కిపెట్టాడుట. సీతాపతి రమకు మేనేజరు వస్తున్న విషయం చెప్పి 'జాగ్రత్త' అన్నాడు.

రమకు మొగుణ్ణి చూస్తే అసహ్యంవేసింది. అతని ప్లాను అర్థమయ్యింది. తనను ఎరగా వాడుతు న్నాడు. మళ్లీ తన పాతివ్రత్యం కాపాడాలి పాపం. ఎందుకీ డబుల్ గేమ్? ఇటు ఈయనికి తన పని జరగాలి, అవతలి వాళ్లకి పని జరక్కూడదు. మధ్యలో తను ఛస్తోంది. మొగుడి తిక్క కుదరా లంటే ఈసారి ఏదో ఒకటి– అటో, ఇటో జరగాలి. ఏది ఎలాగైనా ఫర్వాలేదన్న స్థితికి వచ్చింది రమ.

మేనేజరు కూడా తననుకొన్నది ఇవాళ సాధించి తీరాలన్న పట్టుదలతో ఉన్నాడు. ఇన్నాళ్లూ ఆమెను మెప్పించే ప్రయత్నం ఏదీ చేయలేదని గుర్తొచ్చింది. అందుచేత సీతాపతి అటువెళ్లగానే,

'మీరు చాలా అందంగా ఉంటారు' అన్నాడు పోర్షన్ అప్పచెప్పినట్టు.

వంటింట్లో అలికిడి వినిపించింది రమకు. సీతా పతి వీధి గుమ్మంలోంచి వెళ్లి వంటింటి గుమ్మం లోంచి దూరి వంటింట్లో దాక్కున్నాడన్నమాట తన 'శీలరక్షణ'కు. అతని కళ్లెదురుగానే ఇది జరిగితే మరీ మంచిది అనిపించింది రమకు. తెగించింది.

'అందంగా ఉన్నానంటున్నారా? మందంగా ఉన్నా నంటున్నారా?' అంటూ పైట పక్కకి లాగి పొట్ట మీద చేయివేసుకొని చూపించింది.

మేనేజరుకు అది చూడగానే నోట తడారిపో యింది.

కాస్సేపు పెదాలు నాక్కుని, ఏదో ఒకటి అనాలని 'కండపట్టి వుంటేనే అందం' అని ఊరుకున్నాడు.

రమ ఫైనల్ డ్రామాకు సిద్ధపడింది. 'కండ ఉంటే అందం అంటూ అక్కడే కూర్చుంటారేం? ఈ కండలు చాలవా? కుండలు కావాలా? కొండలు కావాలా?' అంటూ పైట కిందపడేసి జాకెట్టు బొత్తాలు విప్పేసింది. పగ్గాలులేని గుర్రాలు ముందు కురికాయి. మేనేజరులో కదలిక వచ్చింది అన్నివిధాలా. ఒక్క ఉదుటున లంఘించాడు రమ మీదకు. రెండుచేతులకూ పనిచెప్పాడు.

'అబ్బ ఎంత కసి' అని కెవ్వుమంది రమ.

'మరేంటనుకొన్నావ్?' అంటూ పెదాల మీద పడి కొరికాడు. కొరుకుతూనే చేతులు వెవక్కి దూర్చి చేతికందిన వాటిని లంకించుకొన్నాడు. ముందూ వెనకా తేడాల్లేకుండా ముందువాటిని చేసినట్లే కసిగా...

సీతాపతి కొయ్యబారిపోయేడు. తన భార్యను, తను కూడా ఎప్పుడూ చేయని విధంగా, దారుణం... వెధవ ప్రమోషన్. .. ముందు పెళ్ళాన్ని కాపాడుకో వాలి.

చాటు నుంచి సీతాపతి మీద పడడంతో మేనే జరు బిత్తరపోయేడు. అతను కొట్టే దెబ్బలు తట్టుకోలేక కిందపడి పోయేడు. తేరుకొనే టైము కూడా ఇవ్వలేదు సీతాపతి. కొట్టి, కొట్టి అలిసిపో యేక ఒగరుస్తూ 'పోరా స్కౌండ్రల్' అని మాత్రం అనగలిగేడు.

'అమ్మయ్య, దరిద్రం వదిలింది' అనుకొని, రమ మూలకెళ్లి నుంచుంది. మేనేజరు చిదిమిన పెదవి తుడుచుకొంటూ 'నీకు ప్రమోషన్ రాదు సరికదా, ఇంక్రిమెంటు ఆపేస్తాను చూడు' అని అరిచాడు కోపంగా.

'ఇంక్రిమెంటూ అక్కర్లేదు, ఏదీ అక్కర్లేదు. నేనే రిజైన్‌చేసి పోతాను. పోతూ, పోతూ నీ గుట్టం తాబయటపెట్టి,నీ సంగతి అందరికీ దండోరా వేసి పోతాను. వుండాకోర్' అన్నాడు నరసింహావతా రంలో ఉన్న సీతాపతి.

మేనేజరు చప్పబడిపోయేడు. తలకాయ పట్టుకు కూచుండిపోయేడు. రమ మంచినీళ్లు పట్టుకు వచ్చి ఇస్తే తలెత్తి చూసి 'సారీ' అన్నాడు. కాస్సేపు పోయాక 'మనం ఈ విషయం ఇక్కడితో మర చిపోదాం. నీకు ప్రమోషన్ రికమెండు చేస్తాను. ట్రాన్స్‌ఫర్ కూడా అవుతుంది. దగ్గరూళ్లోనే లెండి' అన్నాడు.

నెల తిరిగేసరికి రమ ఇల్లు ఖాళీచేస్తోంది. 'కొత్త ఊళ్లో మంచి కాంపౌండున్న ఇల్లు దొరికిందట. హమ్మయ్య! ఆనాడు తనలా తెగించి ఉండకపోతే ఈ కథ ఇంకా ఎంతకాలం సాగునో' అనుకుంది.

ఇదీ రమకథ. ఆర్నెల్లు తర్వాత వచ్చేసరికి రాజేశ్వరి కనబడింది.